25092024-MAI-04_Layout 1 9/25/2024 1:30 AM Page 1

'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

నమస్తే తెలంగాణ

సిద్ధరామయ్యకు ఎదురుదెబ్బ

కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటి వెనుక ఒకటిగా అవినీతి కుంభకోణాల్లో చిక్కుకుంటున్నది. సీఎం సిద్ధరామయ్య పేరు పలు కేసుల్లో ప్రముఖంగా వినిపిస్తున్నది. ముఖ్యంగా మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ (ముడా) భూమి కుంభకోణం ఆయన మెడకు బలంగానే చుట్టుకుంటున్నది. ఆయనను అవినీతి కేసులో ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ ఇదివరకే అనుమతి ఇచ్చారు. దీని రద్దుకు హైకోర్టులో సీఎం సిద్ధరామయ్య వేసిన పిటిషన్ వీగిపోవడం ఆయనకు పెద్దదెబ్బ అనే చెప్పాలి. ముడా లేఔట్ల ద్వారా సీఎం సతీమణి పార్వతి, ఆయన బావమరిది లబ్ధి పొందారనేది ప్రధాన ఆరోపణ. ముడాకు సమర్పించిన భూముల విలువను మించిన ప్లాట్లను తిరిగి పొందారనేది ఫిర్యాదుదారుల కథనం. పిటిషన్‌లో ప్రస్తావించిన అంశాలపై దర్యాప్తు జరపాల్సిందేనంటూ జస్టిస్ ఎం.నాగప్రసన్న అభిప్రాయపడటం గమనార్హం. గవర్నర్ అనుమతి మంజూరులో తొందరపాటును ప్రదర్శించారన్న వాదననూ తిరస్కరించారు.

హైకోర్టు తీర్పుతో సిద్ధరామయ్యపై దర్యాప్తునకు, తదనంతరం ప్రాసిక్యూషన్‌కు మార్గం సుగమమవుతుంది. కనీసం రెండు వారాల స్టే ఇవ్వాలని ఆయన తరఫు న్యాయవాది కోరినప్పుడు 'నా తీర్పుపై నేనే స్టే ఇవ్వలేను' అని జస్టిస్ నాగప్రసన్న ప్రకటించడం గమనార్హం. దీంతో ప్రాసిక్యూషన్‌ను ఆపేందుకు సిద్ధరామయ్య ముందున్న దారులన్నీ మూసుకుపోయాయి. ముడా ప్లాట్ల వ్యవహారంలో ప్రభుత్వానికి రూ.45-55 కోట్ల మేర నష్టం వాటిల్లిందంటున్నారు. నిజానికి ఆయన కుటుంబ సభ్యులు ముడాకు అభివృద్ధి నిమిత్తం ఇచ్చిన భూములు వారి పేరు మీదకు రావడం వెనుక కూడా అనుమానాస్పదమైన పరిణామాలు జరిగాయన్న సంగతి కూడా వెలుగులోకి వచ్చింది. మరోవైపు వాల్మీకి గిరిజనాభివృద్ధి సంస్థ నిధుల మళ్లింపు కేసులోనూ సిద్ధరామయ్య పాత్రపై అనుమానాలున్నాయి. ఆర్థికశాఖను స్వయంగా నిర్వహిస్తున్న సీఎం నిర్ణయం మేరకే నిధులు మళ్లించారని ఆరోపణలున్నాయి. అయితే ఆ వ్యవహారం ఇంకా ఒక కొలిక్కి రాలేదు. వాల్మీకి సంస్థ నిధులను వేర్వేరు ఖాతాలు తెరిచి చిన్నచిన్న మొత్తాలుగా రూ.94 కోట్లు దారిమళ్లించారు. ఇందులో కొంత మొత్తం కర్ణాటకలో, మరికొంత మొత్తం తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నికల ఖర్చులకు వినియోగించారని అప్పట్లో బలంగా వినిపించింది.

ఈ తరహా అధికార దుర్వినియోగం, అవినీతి ఆరోపణల కారణంగానే ఏఐసీసీకి కర్ణాటక ప్రభుత్వం ఏటీఎంగా మారిందనే మాట వినిపిస్తున్నది. ఈ రెండు కుంభకోణాలపై విపక్ష బీజేపీ సహజంగానే హంగామా చేస్తున్నది. ఈ నేపథ్యంలో బీజేపీ తమ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు పన్నుతున్నట్టు సిద్ధరామయ్య చేసిన ఆరోపణ బేలగా ధ్వనిస్తున్నది. మరోవైపు అధిష్ఠానం ఒత్తిడి మేరకు బీజేపీ పాలనలో జరిగిన వివిధ కుంభకోణాలపై సీఎం సిద్ధరామయ్య ప్రభుత్వం ఇదివరకే మూడు జ్యుడీషియల్ కమిషన్లు వేసింది. కుంభకోణాల దర్యాప్తు ప్రగతిని సమీక్షించేందుకు సీఎం ఇటీవలే మంత్రుల కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఇలా ఒకరి గురించి మరొకరు బయట పెట్టుకుంటుండటంతో కుంభకోణాల్లో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందేననే అభిప్రాయం సామాన్య ప్రజలకు కలగడంలో వింతేమున్నది.

తల్లి నేలను తస్కరించిన దొంగలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 'ఇచ్చింది సోనియమ్మ' అని కాంగ్రెస్, 'తెచ్చింది కేసీఆర్' అని తెలంగాణ సమాజం ఇరువైపులా మోహరించాయి. ఉద్యమకారులు ఒక అడుగు ముందుకేసి 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందంటే విక్టోరియా మహారాణి వల్ల అంటామా? గాంధీజీ వల్ల అంటామా?' అని ఎదురు ప్రశ్న వేశారు. ప్రజలు కూడా ఇచ్చినవాళ్ల కంటే తెచ్చినవాళ్లకే ఆ ఎన్నికల్లో పట్టం కట్టారు. ఇన్నాళ్లకు మళ్లీ అలాంటి సందర్భమే ఎదురైంది. తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎంపిక చేసిన స్థలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోట్లాది ప్రజల భావోద్వేగాల, భక్తి విశ్వాసాల ప్రతిరూపం తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠించకుండా తెలంగాణతో ఏ రకమైన ప్రత్యేకానుబంధం లేని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తెచ్చిపెట్టారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలియని అర్భక కాంగ్రెస్ నేతలు కేరింతలు కొట్టారు. తెలంగాణ ఉద్యమ కారులకు మాత్రం ఎక్కడో పేగు కదిలింది. గుండె ద్రవించింది.

డాక్టర్ అయాచితం శ్రీధర్
9849893238

స్వర్గీయ రాజీవ్‌గాంధీ చిరస్మరణీయుడే. కానీ, తెలంగాణ తల్లి విగ్రహస్థాపనకు ఉద్దేశించిన స్థలంలో పంతానికి పోయి రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం, పరిహారంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ప్రతిష్ఠిస్తామని నష్ట నివారణ ప్రకటనలు చేయడం ఒక ప్రహసనాన్ని తలపించింది. ఇంతకీ తెలంగాణ తల్లి రూపురేఖలు అట్లాగే ఉంటాయా? లేదా వచ్చే డిసెంబర్ 6న ఇంకో తల్లి రూపురేఖలను పోలిన విగ్రహాన్ని ప్రతిష్ఠించి అదే అసలైన తెలంగాణ తల్లి విగ్రహం అని దబాయిస్తారా? అన్న సందేహం తెలంగాణ ప్రజలను వెంటాడుతున్నది. అందుకు కారణమూ ఉన్నది. 40 ఏండ్ల కిందట హైదరాబాద్ ట్యాంకుబండ్ మీద కొలువైన విగ్రహాల రూపురేఖలు నాటి ముఖ్య నేత ముఖ కవళికలను తలపిస్తున్నాయని ఆ రోజుల్లో చాలా మంది చెవులు కొరుక్కున్నారు. ఇప్పుడేం జరుగుతుందో చూడాలి.

తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఉద్దేశించిన చోటే ప్రతిష్ఠించాలని ప్రొఫెసర్ హరగోపాల్ సహా ఎందరో మేధావులు, రచయితలు, కళాకారులు విన్నవించుకున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. కానీ, తెలంగాణ ప్రజల భావోద్వేగాలు కాలం కలిసి రానప్పుడు నివురు గప్పిన నిప్పు కణికల్లా అవకాశం కోసం ఎదురుచూస్తాయి. గాలి తోడైనప్పుడు ఎగిసిపడే అగ్నికీలలవుతాయి. అది చరిత్ర. 1956 నుంచి 2001 దాకా వివిధ సందర్భాల్లో ఎగసిపడ్డ ఉద్యమ నిప్పు కణికలను ఆరిపోకుండా కాపాడుకుంటూ ఒక్కొక్కరికి అందించుకుంటూ వచ్చింది నాటి తరమైతే, కేసీఆర్ స్వరాష్ట్ర సాధన జెండా ఎత్తినరోజు నుంచే తెలంగాణ సమాజం ఏకంగా ఎక్కడికక్కడ నిప్పును సృష్టించడమే నేర్చుకుంది. అగ్నితో చెలగాటం కూడదని నేటి పాలకులకు తెలియదా?

తెలంగాణ అస్తిత్వ ఆత్మగౌరవ భావోద్వేగాల అగ్గి రవ్వ ఎక్కడ పుడుతుందో ఎలా విస్తరిస్తుందో సమైక్య పాలకులు ఎవరూ కనిపెట్టలేకపోయారు. ఎక్కడో పాల్వంచ ఉద్యోగుల్లో తలెత్తిన ప్రశ్న 1969 ప్రత్యేక తెలంగాణ మహోద్యమానికి బీజం వేసి 1971 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చావుదెబ్బ తీసింది. సమైక్య రాష్ట్ర ముఖ్యమంత్రి టి.అంజయ్య తన ప్రోటోకాల్ పక్కనపెట్టి కేవలం లోకసభ సభ్యుని హోదాలో వస్తున్న రాజీవ్‌గాంధీని స్వాగతించడానికి బేగంపేట విమానాశ్రయానికి వెళ్లినప్పుడు జరిగిన అవమానం 1983లో సమైక్య రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ ఘోర పరాజయానికి దారితీసింది. చంద్రబాబు మొదలుకొని కిరణ్‌కుమార్‌రెడ్డి దాకా సమైక్య రాష్ట్ర ముఖ్యమంత్రులు అధికారం అండతో, ధన కనక వస్తు వాహనాల ప్రలోభాలతో గెలవాలనుకున్న రాజకీయ తులాభారంలో కేసీఆర్ సమర్పించిన తెలంగాణ అస్తిత్వ ఆత్మగౌరవమనే తులసీదళంతో అవేవీ సరితూగలేకపోయాయి. మహాత్మాగాంధీ కుటుంబం సంగతేమో కానీ, ఇందిరాగాంధీ కుటుంబ భజన మరీ తెలంగాణలో శ్రుతిమించిపోయింది. అది కాంగ్రెస్ పార్టీ వరకే పరిమితమైతే అభ్యంతరం లేదు కానీ, ప్రజల భావోద్వేగాల మీద ప్రభుత్వ వేదికలపై దాడిచేసే స్థాయికి రావడం ఆందోళనకరం. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా ఈ వైపరీత్యం కనిపించదు. విశేషమేమంటే ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల సొంత రాష్ట్రం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో అంతర్జాతీయ విమానాశ్రయానికి 2008లో అదే రాష్ట్రానికి చెందిన రైతు నేత, మాజీ ప్రధాని స్వర్గీయ చౌదరి చరణ్‌సింగ్ పేరు పెట్టారు. కారణం? అప్పుడు ఆ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నది కాంగ్రెస్సేతర ప్రభుత్వం. అదే ఏడాది హైదరాబాద్‌లో కూడా అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. అప్పటికే తెలంగాణ బిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు దివంగతులైనప్పటికీ వారి పేరు పెట్టలేదు. సరి కదా రాజీవ్‌గాంధీ పేరు పెట్టారు. కారణం? అప్పుడు సమైక్య రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం. అది అంతటితో ఆగలేదు. రాజీవ్ రహదారి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రాజీవ్ ట్రిపుల్ ఐటీ వంటి పేర్లతో రాష్ట్రం తడిసి ముద్దయి తరించింది. పేర్లు విగ్రహాలు పెట్టాలనుకుంటే కాంగ్రెస్ పార్టీకే చెందిన స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయులు, త్యాగధనులు ఎంత మంది లేరు?.

తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ అందర్నీ గౌరవించారు. కొత్త వాటికి మాత్రమే స్థానిక దేవతల పేర్లు, తెలంగాణ మహనీయుల పేర్లు పెట్టారే తప్ప ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలకు అపచారం తలపెట్టలేదు. తెలంగాణ ప్రజలూ అంతే. సంస్కారమంటే అది. చరిత్రలోకి వెళ్తే కాంగ్రెస్ ప్రధానులు నెహ్రూ పాలనలో, కేంద్రంలో గాని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో గాని పేర్లు, విగ్రహాల విషయంలో వల్లమాలిన కుటుంబారాధన లేదు. వారి హయాంలో నిర్మించిన బహుళార్థసాధక నీటి ప్రాజెక్టులకు, ప్రతిష్ఠాత్మక సంస్థలకు ఆ మకిలి అంటలేదు.

ట్యాంక్ బండ్ మీద ఉన్న 34 విగ్రహాల్లో కేవలం 8 మాత్రమే తెలంగాణ ప్రముఖులవి ఉన్నప్పటికీ మిగతా విగ్రహాలను ఎక్కడో ప్రతిష్ఠించాలని ప్రత్యేక రాష్ట్రం వచ్చాక ప్రజలు కోరనూ లేదు. కేసీఆర్ ప్రభుత్వం కొత్త వివాదాన్ని సృష్టించనూ లేదు. ఢిల్లీలో గుంటెడు జాగ దక్కనీయకుండా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు భౌతికకాయాన్ని హైదరాబాద్‌కు తరలించిన కాంగ్రెస్ కనీసం ఆయన భౌతికకాయం పూర్తిగా కాలని దుస్థితిలో దహన సంస్కారాలు కూడా సవ్యంగా జరపకపోవడం కంటే... మా తెలంగాణ తల్లి విగ్రహం కోసం అనుకున్న జాగ ఇది. వదిలేయండి. రాజీవ్‌గాంధీ విగ్రహం మరి ఎక్కడైనా మంచి చోట ప్రతిష్ఠించండి. నగరంలో, రాష్ట్రంలో ఎన్నో చోట్ల ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ విగ్రహాలున్నాయి. ఈ ఒక్కచోటే మీకు తక్కువైందా అని ఉద్యమకారులు వేడుకోవడం మహాపరాధమైంది. తెలంగాణ తల్లి విగ్రహం బదులుగా రాజీవ్‌గాంధీ విగ్రహం అక్కడే ఉండాలని ప్రజలెవరూ కోరలేదు. వారు ఆకాంక్షించని, ఆమోదించని, లేనిపోని వివాదాన్ని తెరపైకి తెచ్చి పైగా పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఏం చేసిందనే వితండవాదాన్ని కాంగ్రెస్ నేతలు ముందుకుతెచ్చారు. రాజీవ్‌గాంధీ మరణానంతరం 15 ఏండ్లు కాంగ్రెస్సే కదా పరిపాలించింది. మరి అప్పుడెందుకు రాజీవ్‌గాంధీ గుర్తుకురాలేదు? అన్న ఉద్యమకారుల ప్రశ్నకు సమాధానం లేదు. కానీ, పదేండ్లలోనే ఆ పరిసరాల్లో ఒక అద్భుత సచివాలయం, అమరులజ్యోతి, అంబేద్కర్ మహా విగ్రహం నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం. వాటిమధ్యలో చరిత్రలో నిలిచిపోయే తెలంగాణ తల్లి దేవాలయాన్ని నిర్మించాలని కేసీఆర్ సంకల్పించారు. అది అందరికీ తెలుసు. ప్రజలు, పర్యాటకులు హాయిగా వచ్చిపోయే స్థలంలో, చుట్టూ అద్భుత దృశ్యం ఆవిష్కృతమయ్యే ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా నిరంతరం పోలీసు పహారాలో ఆంక్షలు, తనిఖీలతో కొనసాగే ప్రాంగణంలో కుదించడం కుట్ర కాదా! సామాన్యులకు తెలంగాణ తల్లిని దూరం చేయడం కాదా? కావాలని రెచ్చగొట్టడం తప్ప దీన్నేమనాలి?

అధికారం కోసం జరిగే పోరాటాలు వేరు. వాటి వేదికలు, సందర్భాలు, స్థల కాలాలు వేరు. భావోద్వేగాలు, విశ్వాసాలు వేరు. ఈ తేడా తెలియక రాష్ట్ర ప్రభుత్వం ప్రతీకారేచ్ఛతో కాకతీయ శిలాతోరణం, చార్మినార్‌ను ముట్టుకొని చేతులు కాల్చుకున్నది. అంతటితో ఆగకుండా తెలంగాణ తల్లి నేలనే ఆక్రమించే సాహసానికి తెగించింది. అదేదో వ్యాపార ప్రకటనలో అన్నట్టు మరక మంచిదే. ఉద్యమ సమయంలో తెలంగాణ వ్యతిరేక శక్తులు తూలిన మాటలు, నిందలు, వెక్కిరింతలు, దొంగ దీక్షలు, ఉత్తుత్తి ఉద్యమాలు, ఒకరకంగా తెలంగాణ భావోద్వేగాలకు మరింత ఆజ్యం పోశాయి. ఇదీ అందుకే నేమో. అయితే, కాలం కలిసిరావాలి. కేటీఆర్ అన్నట్టు నాలుగేండ్లు ఆగాలి. అంతవరకు కాళోజీ చెప్పినట్టు..

**'కసితోనే ఉండాలె- బుస కొట్టుతుండాలె
కాలమ్ము రాగానే- కాటేసి తీరాలె'**

బీసీ కోటా 42 శాతం సాధ్యమయ్యేనా?

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీలు, గ్రేటర్ మున్సిపాలిటీల్లో 42 శాతం రిజర్వేషన్లను ఐదు గ్రూపులుగా వర్గీకరించి అమలుచేస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో, ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. రాజ్యాంగంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అధికరణల్లోని లోపాల ఆధారంగా వెలువడుతున్న సుప్రీంకోర్టు తీర్పులు బీసీ కులాలకు శాపంగా మారాయి.

కోడెపాక కుమారస్వామి
94909 59625

ప్రజాస్వామ్యం ముసుగులో నడుస్తున్న నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో, వెనుకబడిన కులాలను కాస్త వెనుకబడిన తరగతులుగా/వెనుకబడిన పౌరులుగా రాజ్యాంగంలో చిత్రీకరించిన పరిస్థితి. ఇప్పటికిప్పుడు బీసీ కోటా 42 శాతం అమలుచేయలేమనేది. కాంగ్రెస్ పార్టీ పెద్దలకు తెలియని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లను స్థానిక ఎన్నికల్లో అమలుచేయాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు బీసీ నాయకులు ఆమరణ నిరాహార దీక్షలకు సైతం పూనుకున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరంగా ఉన్నాయి. ఇటీవల బీసీ గణాంకాలు, స్థానిక సంస్థల్లో బీసీ కోటా అమలు కోసం చైర్మన్, ముగ్గురు సభ్యులతో కూడిన డెడికేటెడ్ బీసీ కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది.

భారత రాజ్యాంగ రచనలో, తదనంతరం బీసీ రిజర్వేషన్లపై జరిగిన సవరణల్లో తీరని అన్యాయం జరిగింది. కేంద్ర ప్రభుత్వం 1992లో 73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా రాజ్యాంగంలో 243 (డీ) 243 (టీ) అధికరణలను చేర్చి ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా పద్ధతిలో, మహిళలకు 33.33 శాతంగా, బీసీలకు స్పష్టమైన కోటా శాతాన్ని తెలుపకుండా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని తెలిపింది. అందులో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1994 నుంచి వెనుకబడిన తరగతులకు 34 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో కల్పిస్తున్నారు. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2019 నుంచి సుప్రీంకోర్టు తీర్పులను సాకుగా చూపిస్తూ, మొత్తం నిలువు రిజర్వేషన్లు 50 శాతం మించవద్దనే నిబంధనతో 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించి బీసీ కోటా అమలుచేస్తున్నారు. ఫలితంగా గత పంచాయతీ ఎన్నికల్లో సుమారు వెయ్యికిపైగా సర్పంచ్ స్థానాలను బీసీలు కోల్పోయారు. మున్సిపాలిటీలు, గ్రేటర్ మున్సిపాలిటీల్లో మాత్రం బీసీ కోటా 34 శాతంగా అమలు జరుగుతుంది. అందుకు కారణం ఎస్సీ, ఎస్టీల జనాభా తక్కువగా ఉండి మొత్తం నిలువు రిజర్వేషన్లు 50 శాతానికి మించడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో 1994 నుంచి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారా అమలు చేయాలని అత్యంత వెనుకబడిన కులాలు డిమాండ్ చేస్తున్నాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల కంటే ముందు బీసీ కోటా 42 శాతానికి పెంచి వర్గీకరణ ద్వారా అమలు చేస్తామని బీసీ ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు న్యాయపరంగా, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా చూసినట్టయితే అసలు బీసీ గణాంకాలు లేనట్టయితే 42 శాతం దేవుడెరుగు ప్రస్తుతం అమలుచేస్తున్న 23 శాతం రిజర్వేషన్లు కూడా అమలుచేసే పరిస్థితి లేదని తెలిసింది. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక డెడికేటెడ్ బీసీ కమీషన్‌ను నియమించింది.

దేశవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలుపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులను పరిశీలించినట్టయితే, సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం 2010లో కే.కృష్ణమూర్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మధ్య జరిగిన కేసు తీర్పులో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల అమలుపై ప్రత్యేకమైన మూడు నిబంధనలను పెట్టింది. వాటిలో మొదటిది వెనుకబడిన తరగతుల పౌరుల వెనుకబాటుకు సంబంధించి ప్రత్యేక బీసీ కమిషన్ ద్వారా ఆమోదయోగ్యమైన లెక్కలు తీయాలి. రెండవది అట్టి లెక్కల ద్వారా బీసీ కోటాను నిర్ధారించాలి. మూడవది ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లతో కలిపి 50 శాతం నిలువు రిజర్వేషన్లు దాటకూడదని తెలిపింది. ఇదే తీర్పులో అసలు సామాజికంగా వెనుకబడిన తరగతుల జాబితా విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలుకు, స్థానిక సంస్థల్లో వెనుకబడిన పౌరుల జాబితా వేరుగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాలను తప్పుపట్టింది. ఎందుకంటే భారత రాజ్యాంగం ఆర్టికల్ 15(4), 15(5),16(4) ప్రకారం బీసీ కులాలను సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులుగా గుర్తించారు. అదే స్థానిక సంస్థల్లో ఆర్టికల్ 243 ప్రకారం బీసీ కులాలను వెనుకబడిన పౌరులుగా గుర్తించారు. భారత రాజ్యాంగంలో బీసీ కులాలను గుర్తించేవిధంగా అధికరణలు లేకపోవడం నేడు బీసీ కులాల పాలిట శాపంగా మారింది. ఈ సమస్యలన్నీ పాలకులకు తెలియనివి కావు. సుప్రీంకోర్టు 2021లో మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వికాస్ కిషన్‌రావు గవలి వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసు తీర్పులో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలంటే ట్రిపుల్ టెస్ట్ ద్వారా మాత్రమే అమలుచేయాలని, లేనట్లయితే బీసీ రిజర్వేషన్లు లేకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

సురేష్ మహాజన వర్సెస్ స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ కేసు తీర్పులో మధ్యప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ట్రిపుల్ టెస్ట్ ద్వారా మాత్రమే స్థానిక సంస్థల్లో బీసీ కోటా అమలుచేయాలని, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని, బీసీ గణాంకాలు లేకపోతే బీసీ రిజర్వేషన్లు అమలుచేయవలసిన అవసరం లేదని, ప్రతి ఐదేండ్లకు రాజ్యాంగ నిబంధనల ప్రకారం తప్పనిసరిగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వంతో సహా దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను, కేంద్రపాలిత ప్రాంతాలను 2022లో సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. అంటే 2022 నుంచి దేశంలో నిర్వహిస్తున్న స్థానికసంస్థల ఎన్నికల్లో బీసీ కోటా అమలుచేయాలంటే బీసీ గణాంకాలు తప్పనిసరి, అదేవిధంగా మొత్తం నిలువు రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ కోటాతో కలిపి 50 శాతానికి మించి అమలు చేసే అవకాశం లేదు.

కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను వర్గీకరణ ద్వారా అమలు చేయవలసిన అవసరం ఉన్నది. అందుకోసం సుప్రీంకోర్టు 1992లో 9 మంది జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27 శాతం ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించిన మండల్ కమిషన్ తీర్పులోప్రధానంగా నిలువు రిజర్వేషన్లు 50 శాతం మించరాదని నిబంధన విధిస్తూ, ఒకవేళ బీసీ గణాంకాలు ఆమోదయోగ్యంగా ఉండి ప్రత్యేక పరిస్థితులు, బీసీల ప్రాతినిధ్యం లేనట్లయితే 50 శాతానికి మించి కూడా రిజర్వేషన్లు అమలుచేసుకోవచ్చని అదే తీర్పులో తెలిపింది.

2010 నుంచి 2023 వరకు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ అమలుపై మండల కమిషన్ తీర్పును ఆధారంగా చేసుకొనే సుప్రీంకోర్టు తీర్పులు వెలువరిస్తున్నది. అంటే బీసీ కులాల లెక్కలు శాస్త్రీయబద్ధంగా లెక్కించి కోర్టులు ఆమోదించినట్టయితే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా పద్ధతిలో అమలుచేయడం అసాధ్యం కాదు. అంటే, రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో సాధారణ పరిపాలన విభాగం, ప్లానింగ్ విభాగం ప్రత్యేక చట్టం ద్వారా రాష్ట్రంలో జనాభా లెక్కలు చేసి డెడికేటెడ్ బీసీ కమిషన్ భాగస్వామ్యంతో కార్యాన్ని పూర్తిచేసి బీసీ కోటాను 42 శాతంగా వర్గీకరణ ద్వారా అమలుచేయవచ్చు.

కానీ, ఇంతటి కార్యాన్ని పూర్తిచేయాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి అవసరం. ఇదంతా కూడా పూర్తిచేసినా రేపు హైకోర్టు, సుప్రీంకోర్టులో కూడా రాష్ట్ర ప్రభుత్వం చేసిన జనాభా లెక్కలను అందులో బీసీ గణాంకాలను శాస్త్రీయబద్ధంగా చూపిస్తూ, స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యం లేదు కాబట్టి 42 శాతం రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలుచేయాలని రుజువు చేయవలసిన అవసరం ఉన్నది.

బీసీ రిజర్వేషన్లపై న్యాయ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చొరవ తీసుకొని భారత రాజ్యాంగాన్ని సవరించవలసిన అవసరం ఉన్నది. రాజ్యాంగంలో విద్య, ఉద్యోగ ఇతర అంశాలకు సంబంధించిన అధికరణల్లో బీసీ తరగతులను సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలుగా గుర్తించాలి. అదేవిధంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అధికరణలో కూడా సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలుగా గుర్తించాలి. లేనట్టయితే దేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు సమస్య, సమస్యగానే మిగిలిపోతుంది.

(వ్యాసకర్త: రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ విద్యుత్తు జేసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం)

ఒకనాడు ప్రపంచ బ్యాంకు పేరు ఎత్తితే చాలు ఎరుపు మెరుపు గానాలు... 'వీధి'నాటకాలు... రచ్చబండ ముచ్చట్లతో పల్లెలు, కదం తొక్కేవి. సర్కారు భూములు... పడావుపడ్డ శిఖం భూముల్లో గుడిసెలు వేయించి గూడు లేని పేదోళ్ల గుండె ధైర్యంగా నిలబడిన పిడికిళ్లు కుర్చీలను సర్దుబాటు చేసుకుంటున్నాయి. పొత్తుల సంసారంలో పోరు బాటను మరిచిపోయాయనే వాదనకు మరింత బలం చేకూరేలానే రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రభుత్వం ప్రపంచ బ్యాంకును ఎత్తుకొని ముద్దాడుతుంటే ముందు నిలిచి ఎర్ర జెండా స్వాగత గీతం ఆలపిస్తున్నట్టుగానే ఉన్నది.

చల్లబడ్డ పిడికిళ్లు!

నూర శ్రీనివాస్

కాంగ్రెస్ సర్కార్‌తో అధికార భాగస్వామ్యం కాగానే కమ్యూనిస్టులు తమ పూర్వ రూపాన్ని కోల్పోయారు. సర్కార్ విసురుతున్న పదవుల వలలో కమ్యూనిస్టులు తరించిపోతున్నారు. తన అమెరికా పర్యటనలో భాగంగా ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగాను కలిశానని, రా